విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

18-5-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 249

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బాలికలదే పైచేయి

ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన కె.కేశవరావు

ఇంజనీరింగ్ టాపర్ రుషి.. టాప్--10లో ఇద్దరు ఏపీ విద్యార్థులు

గతేడాది కన్నా పెరిగిన అర్హత... వారంలోనే ఫలితాల వెల్లడి

ఇంజనీరింగ్‌లో 73.36 శాతం, అగ్రికల్చర్, ఫార్మసీలో 86.27 శాతం మందికి అర్హత



రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్)కు హాజరైన విద్యార్థుల్లో అత్యధిక మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఎం.రుషి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. మూసాపేటకు చెందిన అన్షుల్ రెండో స్థానంలో, ఆంధ్రప్రదేశ్ పులివెందులకు చెందిన ఎం.వంశీధర్ రెడ్డి మూడో స్థానం దక్కించుకున్నారు.

హైదరాబాద్: ఇంజనీరింగ్‌లో 73.36 శాతం, అగ్రికల్చర్, ఫార్మసీలో 86.27% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లోనూ బాలికలదే పైచేయిగా ఉంది. ఈఏపీసెట్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా మే 4 నుంచి 11 వరకూ సీబీటీ విధానంలో జరిగాయి. ఆదివారం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో జేఎన్‌టీయూహెచ్ ప్రాంగణంలో పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,10,766 మంది రిజిస్టర్ చేసుకోగా, 1,97,242 మంది పరీక్ష రాశారు. 1,44,704 మంది అర్హత సాధించారు. అగ్రి, ఫార్మా సెట్‌కు 90,977 మంది దరఖాస్తు చేస్తే, 84,954 మంది పరీక్ష రాశారు. వీరిలో 73,294 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్‌లో బాలురు 84.70 శాతం మంది అర్హత సాధిస్తే, బాలికలు 86.76 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన,

2లో



## కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణం

మంత్రులుగా 20 మంది ప్రమాణం

తిరువనంతపురంలో భారీగా ఏర్పాట్లు

తిరువనంతపురం: కేరళలో దశాబ్దకాలంపాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి నేడు నూతన ప్రభుత్వాన్ని కొలువుతీర్చనుంది.

2లో


## ఇది తుఫాన్ ముందు ప్రశాంతత..

ఒప్పందానికి రాకపోతే బ్యాడ్ టైమే

ఇరాన్‌కు ట్రంప్ తాజా హెచ్చరిక

యుద్ధం ముగింపునకు 5 షరతులు





## ఆక్వా, పొగాకు రైతుల కోసం... కేంద్రానికి చంద్రబాబు లేఖలు

ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు

రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలని వినతి

సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని అభ్యర్థన

మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

2లో

## నల్గొండలో తీవ్ర విషాదం..


అమెరికాలో రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ యువతి మృతి

మృతురాలు చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24)గా గుర్తింపు

ఎంఎస్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఘటన

మృతదేహం ఇండియా తరలింపునకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చర్యలు



ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్గొండ జిల్లాకు చెందిన యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన గడ్డు నవ్య (24) ఈ ప్రమాదంలో

# క్యాడర్‌లో జోష్

పండుగలా నా బూత్-నా బాధ్యత కార్యకర్తల సమావేశం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

శ్రేణుల్లో ఉత్సాహం నింపిన కేటీఆర్ ప్రసంగం

జై తెలంగాణ నినాదాలతో మార్మోగిన జీఎస్సార్ గార్డెన్

పార్టీ నిర్మాణంపై వివరించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

2లో




## యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది..

## స్థానికుల దాడిలో హతం!

ప్రేమను నిరాకరించిందని జడ్చర్లలో యువతిని దారుణంగా హత్య చేసిన యువకుడు

నిందితుడిని పట్టుకుని తీవ్రంగా కొట్టిన స్థానికులు, బంధువులు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిందితుడూ మృతి

యువతికి వేరే వ్యక్తితో నిశ్చితార్థం కావడమే కారణమని ఆరోపణలు

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది ప్రజల దాడిలో హతమయ్యాడు. ప్రేమను నిరాకరించిందన్న కక్షతో ఓ యువతిని దారుణంగా హత్య చేసిన



2లో



## ఇక నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు
- కేశవరావు నేతృత్వంలో తొలిసారిగా సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ
- ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం
- రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ

2లో

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

వితంతువులకు శుభవార్త..

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు

కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు

వితంతువులకు కొత్తగా పెన్షన్లు

త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు



# క్యాడర్‌లో జోష్



వనస్థలిపురం: 'నా బూత్ నా బాధ్యత' పేరుతో బీఆర్ఎస్ బూత్ స్థాయి నాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం పండుగలా సాగింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో హస్తినాపురం జీఎస్సార్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి అన్ని డివిజన్‌ల నుంచి బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం సాయంత్రం 4 గంటల వరకు సాగింది. నాయకులు కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో చివరి వరకు వక్తల ప్రసంగాలు విని రెట్టించిన ఉత్సాహంతో తిరిగి వెళ్లారు. ఆద్యంతం జై తెలంగాణ నినాదాలతో జీఎస్సార్ గార్డెన్స్ మార్మోగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రసంగం క్యాడర్‌లో మరింత ఆత్మవిశ్వాసాన్ని, ఉత్సాహాన్ని నింపింది .తెలంగాణ సమాచారం. సభా మధ్యన ఏర్పాటు చేసిన ర్యాంపు పై నుంచి హాల్‌లోకి ప్రవేశించిన కేటీఆర్ అభిమానులు, కార్యకర్తలతో కరచాలనం చేస్తూ వచ్చారు. ర్యాంపు పై నడుస్తూనే ప్రసంగించారు. శిక్షణ కార్యక్రమం ముగింపులో సుమారు రెండు గంటల పాటు కార్యకర్తలతో ఫొటోలు, సెల్ఫీలు దిగడంతో క్యాడర్‌లో మరింత జోష్ పెరిగింది. కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని రహదారులు ఫ్లెక్సీలు, కటౌట్‌లతో నిండిపోయాయి. నాయకులు పోటీ పడి మరీ కేటీఆర్‌కు స్వాగత బ్యానర్లు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు వక్తల ప్రసంగాలు నడిచాయి. మధ్యాహ్నం భోజనం తర్వాత కేటీఆర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, దాసోజు శ్రవణ్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య, బేవరేజస్ కార్పొరేటర్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్‌ల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేరళ సీఎంగా నేడు సతీశన్ ప్రమాణం

ఇందులోభాగంగా కేరళ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సోమవారం ఉదయం 10 గంటలకు తిరువనంతపురంలోకి సెంట్రల్ స్టేడియంలో సతీశన్‌తోపాటు 20 మంది నేతలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యే అవకాశముండటంతో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాబోయే సీఎం సతీశన్ శనివారం సాయంత్రం రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కలిసి మంత్రివర్గం జాబితాను అందజేశారు. నేడు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా హాజరు కానున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకానున్నారు. తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ వచ్చే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. తన మంత్రివర్గంలో సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కె. మురళీధరన్, కేపీసీసీ చీఫ్ సన్నీ జోసెఫ్, ఏపీ అనిల్ ఉంటారని కాబోయే సీఎం సతీశన్ చెప్పారు. దీంతో, సీఎం కుర్చీ కోసం పోటీ పడిన చెన్నితాల కేబినెట్‌లో చేరే అవకాశం లేదంటూ వచ్చిన వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. ఈసారి కేబినెట్‌లోకి 14 మంది కొత్తముఖాలకు అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ స్పీకర్ పోస్టుకు మరో సీనియర్ నేత టి.రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసినట్లు సతీశన్ చెప్పారు. ఐయూఎంఎల్ నేతలు పీకే కున్హాలికుట్టి, ఎన్.షంషుద్దీన్, కేఎం షాజీ, పీకే భాస్కర్, వీఈ అబ్దుల్ గఫూర్, ఆర్ఎస్‌పీ నేత శిబూ బేబీ జాన్, కేరళ కాంగ్రెస్ నేత మోన్స్ జోసెఫ్, కేరళ కాంగ్రెస్(జాకబ్) నేత అనూప్ జాకబ్‌లకూ కేబినెట్ బెర్త్ ఖారారైంది. సీఎంగా సతీశన్ బాధ్యతలు చేపట్టక మునుపే మంత్రి పదవులకు ఎంపిక, అధికార పంపిణీ, అధిష్టానం నిర్ణయాలపై అంతర్గత అసమ్మతి రగులుతోంది. సీఎంగా సతీశన్‌ను ఎంపిక చేయడం వెనుక కూటమి భాగస్వామ్య పక్షం ఐయూఎంఎల్ ఒత్తిళ్లున్నాయని నాయర్ సేవా సమాజం(ఎన్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి సుకుమారన్ ఆరోపించారు. కూటమిలో ఎస్ఎన్‌డీపీ ప్రధాన కార్యదర్శి వెల్లపల్లి నటేశన్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే మణి కప్పన్ సంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కారు. కేబినెట్ కూర్పులో రొటేషన్ విధానాన్ని ప్రతిపాదించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

## యువతి గొంతుకోసి చంపిన ప్రేమోన్మాది..

(మొదటి పేజీ తరువాయి)

యువకుడు, ఆ తర్వాత స్థానికుల దాడిలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ నేడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... జడ్చర్లలోని నిమ్మబావిగడ్డకు చెందిన వైష్ణవి (24) పోలేపల్లి సెజ్‌లోని ఓ పాఠశాలలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తోంది. శనివారం సాయంత్రం విధులను ముగించుకుని ఇంటికి వెళుతుండగా, అదే ప్రాంతానికి చెందిన తేజ ఆమెను అడ్డగించాడు. తనను ప్రేమించాలని కొంతకాలంగా వేధిస్తున్న తేజ, వెంట తెచ్చుకున్న కత్తితో వైష్ణవిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. గొంతు, కడుపు భాగాల్లో పొడవడంతో ఆమె తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందింది. ఈ దారుణాన్ని కళ్లారా చూసిన వైష్ణవి కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. తేజను పట్టుకుని కాళ్లు, చేతులు కట్టేసి తీవ్రంగా కొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్ర గాయాలతో ఉన్న తేజను మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున అతడు మృతి చెందాడు. గత రెండేళ్లుగా తేజ తమ కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, ఆమె నిరాకరించడంతోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని వైష్ణవి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇటీవల వైష్ణవికి వేరొకరితో నిశ్చితార్థం జరగడం కూడా తేజ కక్ష పెంచుకోవడానికి కారణమైందని చెబుతున్నారు. మరోవైపు, చనిపోయే ముందు తేజ... "వైష్ణవి నన్ను వాడుకుని డబ్బులు తీసుకుని మోసం చేసింది, అందుకే హత్య చేశాను" అని చెప్పినట్లుగా సమాచారం. ఈ ప్రేమ వ్యవహారం ఇద్దరి ప్రాణాలను బలి తీసుకోవడంతో జడ్చర్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇక నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది. సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు. గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా, పొగాకు రైతుల కోసం... కేంద్రానికి చంద్రబాబు లేఖలు

ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు



వాదిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

## బాలికలదే పైచేయి

జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ ప్రొ. టీకే రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వెంకటేశ్వరరావు, మండలి వైస్ చైర్మన్లు ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమ్మూద్ పాల్గొన్నారు.

**వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్**

ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడవ్వడంతో కాలేజీల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఈ నెలాఖరు నుంచి మొదలు పెడుతున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.బాలకిష్టారెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 70 శాతం సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మిగతా సీట్లను యాజమాన్య కోటాలో భర్తీ చేస్తారు. ఏపీ విద్యార్థులు టాపర్లుగా నిలిచినప్పటికీ కౌన్సెలింగ్‌లో వారికి అవకాశం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

**కన్వీనర్ అసలు హీరో :** కేవలం వారం రోజుల్లోనే ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేయడం మామూలు విషయం కాదని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. అదీ ఎలాంటి చిన్న పొరపాట్లు లేకుండా, ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంతంగా ఫలితాలు వెల్లడించడం అభినందనీయమన్నారు. పరీక్షల్లో ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులే కాదు... సెట్ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ రెడ్డి కూడా హీరోనే అని కొనియాడారు.

## నల్గొండలో తీవ్ర విషాదం..

అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో ఆమె కుటుంబంలో, స్వగ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. నవ్య రెండున్నరేళ్ల క్రితం అమెరికాలో ఎంఎస్ చదివేందుకు వెళ్లారు. ఇటీవలే చదువు పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి (అమెరికా కాలమానం ప్రకారం) ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా, చికాగో సమీపంలో వారి వాహనాన్ని వెనుక నుంచి మరో కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కూతురి మరణవార్త తెలియగానే తల్లిదండ్రులు గడ్డు శ్రీనివాస్ రెడ్డి, శోభ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు సాయం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి, నవ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, తానా, ఆటా ప్రతినిధులతో మాట్లాడి సహకారం అందించాలని కోరారు.

## ఇది తుఫాన్ ముందు ప్రశాంతత..

వాషింగ్టన్, మే 17 : ఇరాన్‌కు చాలా క్లిష్టతరమైన సమయం రాబోతున్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడులను పునరుద్ధరిస్తుందని వస్తున్న వార్తల నేపథ్యంలో యూఎస్ నేవీ అడ్మిరల్‌తో కలిసి ఉన్న ఒక ఏఐ చిత్రాన్ని ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. తుఫాన్‌తో అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో కొన్ని ఓడలు ఉన్న బ్యాక్‌గ్రౌండ్‌తో వీరిద్దరూ ఉన్నారు. ఆ చిత్రంలో ట్రంప్ కుడిచేయి పైకెత్తి చూపుడువేలుతో చూపిస్తూ హెచ్చరిస్తున్నారు. ఈ చిత్రంలో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం కన్పిస్తున్నది. అలాగే చిత్రంపై 'తుఫాన్‌కు ముందు ఉండే ప్రశాంతత ఇది' అని క్యాప్షన్ పెట్టారు. కాగా, శాంతి ఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ చాలా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్ బీఎఫ్ఎంటీవీతో టెలిఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ త్వరలో శాంతి ఒప్పందానికి కనుక రాకపోతే ఈసారి ఇరాన్ అతి చెడ్డ సమయాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. కాగా, ఇరాన్‌పై తీవ్రస్థాయిలో దాడులు చేసేందుకు పెంటగాన్ సన్నాహాలు చేస్తున్నదని, ఈసారి అధికారికంగా యుద్ధం పేరును 'ఆపరేషన్ స్లెడ్జ్‌హ్యామర్'గా మార్చేందుకు యోచిస్తున్నదని ఒక మిలిటరీ ఉన్నత అధికారి తెలిపారు.

**ఇరాన్‌కు ఐదు షరతులు..**

యుద్ధం ముగింపుపై అమెరికా, ఇరాన్ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలకు సంబంధించి ఇరాన్ పంపిన ప్రతిపాదనలపై అమెరికా ఐదు షరతులు విధించినట్టు 'ఇరాన్ మీడియా' తెలిపింది. అమెరికా నుంచి ఎలాంటి స్పష్టమైన రాయితీలు అందులో లేవని, చర్చల్లో ప్రతిష్ఠంభనకు దారితీస్తున్నదని ఇరాన్ నాయకత్వం పేర్కొన్నది. అమెరికా పంపిన షరతుల జాబితాను 'ఫార్స్ న్యూస్ ఏజెన్సీ' విడుదల చేసింది. దీని ప్రకారం, ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో ఒక్కదానికి మాత్రమే 'నిర్వహణ'కు అమెరికా అనుమతించింది. శుద్ధి చేసిన యురేనియం నిల్వలన్నీ అమెరికాకు స్వాధీనం చేయాలన్నది మరో షరతు. విదేశాల్లోని ఇరాన్ ఆస్తుల్లో 'కనీసం 25' శాతం కూడా విడుదల చేయబోమని యూఎస్ తెలిపింది. ఇరాన్ యుద్ధ నష్టాలకు పరిహారం ఉండదని పేర్కొన్నది. చర్చలు ప్రారంభంతోనే.. అంతటా ఘర్షణలు ఆపాలన్నది అమెరికా విధించిన ఐదవ షరతు.

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# రజకులను ఎస్సీలుగా గుర్తించి సామాజిక న్యాయం చేయాలని కోరిన గోపి రజక

## సమావేశంలో నేటికీ కుల వివక్షత ఎదుర్కొంటుంది రజకులే ?

## ప్రభుత్వం విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలన్న పేపర్ నర్సిములు

## ఫించన్, రెండు లక్షల రుణాలు మంజూరు చేయాలన్న బిజ్జారం నర్సిములు



**గద్వాల్, మే 17(ప్రభాత సూర్య):** సేవా కులంగా తరతరాలుగా ఎట్టి చాకిరి చేస్తున్న కులం రజకులని అంటు ముట్టు బట్టలు ఉత్కంట ,పుట్టుక నుంచి చావు వరకు శుభ అశుభ కార్యాలు చేసే ఏకైక కులం రజకులు మాత్రమే దేశంలో 18 రాష్ట్రాల్లో ఎస్సీ లుగా మిగతా 11 రాష్ట్రాల్లో ఓబీసీ లుగా ఉండటం ఆర్థిక అసమానతలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేసిన గోపి రజక. గద్వాల్ జిల్లా కేంద్రంలోని రజక సంఘం భవనంలో ఆదివారం జిల్లా నాయకులు పేపర్ నర్సిములు, గద్వాల్ పట్టణ అధ్యక్షులు సి.నర్సిము లు,అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , వనపర్తి జిల్లా అధ్యక్షులు ఇటిక్యాల బండలయ్య, కౌన్సిలర్ సి.రామకృష్ణ, ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ నేటికీ గ్రామాల్లో వివక్షతకు గురైతున్నారు కుల బహిష్కరణలు కులం పేరుతో దూషణలు,రజక స్త్రీలను అవమానించడం, దాడులు, హత్యలు అత్యాచారాలు నేటికి కొనసాగుతున్నాయని వారన్నారు. కాబట్టి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎస్సీ జాబితాలో చేర్చుతామని చెప్పిన మాట సాకారం చేసుకోవాలని కోరారు.

**ప్రభుత్వం ఉచిత విద్యుత్ బకాయిలు చెల్లించాలి**

ఉచిత విద్యుత్ బిల్లులు ప్రభుత్వం చెల్లించక 2 సం.లు కావస్తుందని వెయ్యిలలో బిల్లులు రావడంతో వృత్తిదారులు అయోమయంలో పడ్డారని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు కాబట్టి తక్షణమే బకాయిలు చెల్లించాలని జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ డిమాండ్ చేశారు.

**ఫించన్, 2 లక్షల ఋణాలు మంజూరు చేయాలి**

45 సం.లు నిండిన వృత్తిదారుడికి ఫించన్ సదుపాయం కల్పించాలని గత ప్రభుత్వాన్ని అనేక పర్యాయాలు కోరడం జరిగింది కనీసం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వమైనా 5000 రూ. ఫించన్ ఇవ్వాలని పేపర్ నర్సిములు కోరారు. షరతులు లేని ఋణాలు బ్యాంకుల ద్వారా 2 లక్షల రూపాయలు వృత్తిదారుడికి అందజేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశానికి హాజరైన నాయకులు ముఖ్యనాయకుల సమావేశానికి బిజేపి పట్టణ ఉపాధ్యక్షులు సి.నర్సిములు, జిల్లా కార్యదర్శి సి.విజయ్ కుమార్,జిల్లా నాయకులు గుత్త నాగరాజు , గద్వాల్ పట్టణ ఉపాధ్యక్షులు కోట్ల వీరేశ్ ,ఇటిక్యాల మండల అధ్యక్షులు సి. మద్దిలేటి,ఉద్దండపూర్ సి.కృష్ణ ,వీరపురం మాజీ అధ్యక్షులు సి.నారాయణ , సికె అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# నేడు, రేపు రామన్నపేటలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**




**భువనగిరి, మే 17(ప్రభాత సూర్య):** మే 18,19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గత జిల్లా రెండవ మహాసభలు మోత్కూరు పట్టణంలో పట్టణంలో 2022 నవంబర్ 26,27 తేదీలలో నిర్వహించామని తెలిపారు. గత మూడున్నర సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలని, జిల్లాల కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ మండలంలో మల్కాపురం, తూప్రాన్ పేట, సింగరాయ చెరువు, చిన్న కొండూరు నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంత భూములకు సంబంధించిన రైతుల సమస్యలపై, పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహన్ నగర్ గ్రామాలలోని భూములు, భువనగిరి మండలంలోని హమ్మాపురం, మోటకొండూరు మండలంలోని వర్టూరు, గుండాల మండలం కేంద్రంలోని భూములను పేదలు సాగు చేసుకుంటున్న వాటికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించి మాటూరు గ్రామంలో పేదలకు పట్టాలు కూడా ఇప్పించామని తెలిపారు. జిల్లాలో చౌటుప్పల్, బీబీనగర్, పోచంపల్లి, భువనగిరి, బొమ్మలరామారం మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని ఉద్యమాలు కొనసాగించినామని తెలిపారు. మరోపక్క బస్వాపురం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులు, ఇల్లు కొల్పోపోతున్న పేదలకు, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆ భూముల మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల కూడా నష్టపరిహారం ఇవ్వాలని పోరాటాలు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తెచ్చి కూలీలకు రెండు పూటల తిండి పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టం తెచ్చి ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని ఆ కుట్రలకు వ్యతిరేకంగా మూడు సంవత్సరాల కాలంలో అనేక ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, విద్యా, వైద్యం, ఉపాధి ప్రభుత్వం బాధ్యత తీసుకొని కల్పించాలని, పాలకులు ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, దళిత, గిరిజన వాడలు, కూలీ పేటలు అభివృద్ధి చేయాలని అనేక కార్యక్రమాలు పోరాటాలు నిర్వహించామని ఈ మూడున్నర సంవత్సరాలలో నిర్వహించిన పోరాటాలను, ఉద్యమాలను సమీక్షించుకోవడానికి, పోరాటాలు రూపొందించుకోవడానికి ఈ రెండు రోజులపాటు రామన్నపేటలో నిర్వహిస్తున్న మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. రేపు 18 తేదీ సాయంత్రం 5 గంటలకు రామన్నపేట మండల కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి, వెంకట్, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు యండి జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని, 19వ తేదీన నిర్వహించే ప్రతినిధుల మహాసభకు జిల్లా నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు పాల్గొంటారని ఈ మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని వివిధ ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు కూడా మహాసభలలో పాల్గొని తమ సందేశాలను ఇవ్వనున్నారని నర్సింహ తెలిపారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ, అనేక కూలీ, భూమి ఉద్యమాలు నిర్వహించిన ప్రాంతము, కవులు, కళాకారులకు జానపద కళారూపాలకు కేంద్రమైన రామన్నపేటలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో ప్రతినిధులు, ఈ సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# మంచినీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.నవీన్‌కుమార్



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వీటిని ప్రజలంతా ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.నవీన్‌కుమార్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీకి తాగునీటిని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ప్రకటనలు చేస్తున్నారన్నారు. వీటిని కాలనీల ప్రజలంతా గమనించాలన్నారు. రోజు విడిచి రోజు నీరు సరఫరా అవుతున్నాయని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేవని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని టాక్స్‌లు సక్రమంగా కడుతున్నా కూడా తాగునీటి సరఫరా చేయడం లేదని అందుకే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ గుర్తించి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి వాక్ ఫర్ వాటర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు, అబద్ధపు మాటలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. హైదర్షాకోట్ గ్రామంలోని అనేక కాలనీలకు నీటి సరఫరా చేయడం లేదన్నారు. ఇది కాలనీ వాసులందరికి తెలుసునన్నారు. కాళీ మందిర్ ఏరియాలో కూడా నీటి సరఫరా చేయడం లేదన్నారు. దర్గాఖలీజ్ ఖాన్‌లో వాటర్ ఏ విధంగా రంగు మారి సరఫరా చేస్తున్నారో ప్రజలకు తెలుసునన్నారు. వీటిపై బీఆర్ఎస్ పార్టీ పోరుకు సిద్ధమైందన్నారు. ఏమాత్రం జ్ఞానం లేని కాంగ్రెస్ నాయకులు పబ్లిక్‌లోకి వచ్చి మభ్యపెడుతున్నారన్నారు. ఈ విషయాలను ప్రజలు అంతా గమనించి ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

# విజయవంతం చెట్ల చెన్నారంలో ధాన్యం సేకరణ - వివోఏ మేరెడ్డి మానస



**నల్గొండ ప్రభాత సూర్య:** యాసంగి ధాన్యం కొనుగోలు, చెట్ల చెన్నారం ఐకెపి ఆధ్వర్యంలో గత నెల రోజుల పాటు, సజావుగా కొనసాగుతుందని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం, రైతుల సహకారంతో 42 కేజీల కాంటతో, ధాన్యం సేకరించడం జరిగిందని, సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వ సూచించిన వివిధ మిల్లులకు సరఫరా చేయడం జరిగిందన్నారు, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్కువ సమయంలోనే నిధులు ఏ విధంగా కృషి చేశామని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ క్రాఫ్ రావడంతో , కొంచెం ఆలస్యం జరిగిందని తెలిపారు.లారీల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, తమ సెంటర్లో సుమారు 36 లారీల ధాన్యం సేకరణ చేశామని, మరో ఐదు రోజులలో నాలుగు లారీలు ధాన్యం సేకరించె అవకాశం ఉందని, సెంటర్ నిర్వాహకురాలు వివోఏ మేరెడ్డి మానస తెలియజేశారు . సహకరిస్తున్న రైతులకు అధికారులకు, మిల్లర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు శౌరి అంత్యక్రియలో పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్





**మిర్యాలగూడ, మే 17:- (ప్రభాత సూర్య):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ కో?డిరెక్క శౌరి శనివారం మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం మిర్యాలగూడకు చేరుకొని వినోభానగర్ ఆర్సిఎం చర్చిలో జరిగిన అంత్యక్రియల ప్రార్థనలో పాల్గొని ఆయన, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ లు శవపేటీకను మోశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శౌరికి పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగిడి రాంలింగయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ, గుడిపాటి నవీన్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, కౌన్సిలర్లు కోడిరెక్క ఇంద్రకుమార్, ఫారుక్, అశోక్, మొయిజ్ ఇతరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీల్లో కార్మికుల భద్రతపై పర్యవేక్షణ లిమంత్రి వివేక్



**మిర్యాలగూడ, మే 17:-( ప్రభాత సూర్య) :** రాష్ట్రంలోని పరిశ్రమల్లో కార్మికుల భద్రత, రక్షణ కోసం ఆయా పరిశ్రమల్లో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఫార్మా రంగ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు నూతన విధి విధానాలను అనుసరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు సకాలంలో నిర్మించి పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.లబ్ధిదారులకు పేమెంట్లు సకాలంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2నుండి నూతన పెన్షన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం 2లక్షల పెన్షన్లకు ఆమోద ముద్ర వేసిందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒకటంటే ఒక్క కొత్త పెన్షన్, ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. మిర్యాలగూడ నకిరేకల్ లో అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. దీంతో జర్మనీలో 5లక్షల మందికి ఉపాధికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా టామ్ కాం సంస్థ ద్వారా జర్మనీ భాషలో నైపుణ్యానికి ఫ్యాకల్టీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు పాల్గొన్నారు.



## బొప్పని రవికుమార్ -దివ్యావాణి లను ఆశీర్వదించిన మంత్రి వివేక్

**పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**మాడ్గులపల్లి//ప్రభాత సూర్య (మే 15)ప్రతినిధి :** మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన మాలమహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ సోదరుడు బొప్పని రవికుమార్ వివాహం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సొంత అక్క సామ.పద్మ కూతురు దివ్యావాణి తో ఇటీవల అంగరంగ వైభవంగా జరిపించిన విషయం విదితమే. వీరివివాహ సమయంలో అత్యవసరఅధికారికకార్యక్రమాలు,నిరంతర ప్రభుత్వ బిజీ షెడ్యూల్ ఉన్న కారణంగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకాలేక పోయారు.ఈ నేపథ్యంలో బొప్పని నగేష్ కు ఇచ్చిన మాట ప్రకారం నవ వధూవరులైన బొప్పనిరవి కుమార్ -దివ్యావాణి లను ఆశీర్వదించడాని కి ఆదివారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేకంగామిర్యాల గూడనియోజకవర్గం,మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని నగేష్ గృహానికి విచ్చేసిన మంత్రి గడ్డం వివేక్,వెంకటస్వామి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.తోపుచర్ల గ్రామానికి మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్నారనే సమాచారం మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, దళిత, అంబేద్కర్,ప్రజాసంఘాలనాయకులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వివేక్ వెంకటస్వామి అభిమానులు పెద్ద సంఖ్యలోతరలివచ్చి మంత్రి వివేక్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులు బొప్పని రవికుమార్- ప్రభుత్వ ఉపాధ్యాయురాలు దివ్యా వాణి లకు శాలువాకప్పిసన్మానించి, పుష్పగుచ్ఛాలుఅందించిశుభాకాంక్షలుతెలిపివీ రివైవాహికజీవితంనిండు నూరేళ్లుసుఖసంతోషాలతో,అన్యోన్యంగా కొనసాగాలని ఆశీర్వదించి,అభినందనలుతెలిపారు.ఈకార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ.రాజు,ప్రముఖఅంబేద్కరిస్టులు డా. జాడీ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వల్లపుదాస్ సతీష్ కుమార్ ,ఎకుల రాజారావు, మాల మహానాడు జిల్లా నాయకులు యేకుల సురేష్, మేడ సైదులు తోపుచర్ల మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. శ్రీనివాస్ రెడ్డి,షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, చింతమళ్ళ ఆనంద్ కుమార్, అభినవ్, మీసాల నాగేందర్, రెడ్డిమల్ల రవి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్ వేముల రాము,షేక్ ఖలీల్ పాషా, మంగ అంజి,బొప్పని లక్ష్మయ్య బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నవ దంపతులను ఆశీర్వదించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొబ్బని నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం..

**త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్పూర్, మే 17,(ప్రభాత సూర్య ):** బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలను విస్మరించిన మంత్రి,ఎమ్మెల్యే

**మూడేళ్లయినముందుకు సాగని తోపుచర్ల లిఫ్టుపనులు**

**రైతులకు క్షమాపణ చెప్పాలి • బిఆర్ఎస్ నేతల డిమాండ్**



**మాడ్గులపల్లి,ప్రభాత సూర్య (మే 15) ప్రతినిధి:** అమలకు సాధ్యం కానీ అనేక హామీలను, అబద్ధపు ప్రచారం తో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్పాలనలో మూడేళ్లు గడిచిన మాడ్గులపల్లి మండలం తోపుచర్ల లిఫ్ట పనులు ముందుకు సాగడం లేదని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి 14 ఎత్తిపోత ల పథకం రెండవ బావి వద్ద అసంపూర్తిగా ఉన్న తోపుచర్ల లిఫ్టపనులనుఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ వైస్ ఎంపిపి జెర్రిపోతుల రాములు గౌడ్ తో కలిసి అయన మాట్లాడుతూ గత మూడున్నర ఎళ్ల క్రితం కెసిఆర్నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ,డి-40 కాలువల చివరి ఆయ కట్టు పరిధిలోని తోపుచర్ల, పుచ్చాకాయలగూడెం, గణపతివారిగూడెం,దేవతలబావి గూడెం,బొమ్మకల్లు, తదితర గ్రామాలలోని చెరువులు, కుంటలను నింపి కొత్తగా రెండు వేలఎకరాల భూములనుస్థిరీకరించేందుకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరిక మేరకు తోపుచర్ల లిఫ్టను మంజూరు చేస్తూ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికలలో అమలకు సాధ్యం కానీ హామీలనుఇచ్చిఅబద్ధపు ప్రచారంతో ప్రజలను మోసగిం చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తోపుచర్ల లిఫ్ట పనులు చేపట్టడంలో పూర్తి నిర్లక్ష్యం వహించడంతో లిఫ్ట పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగాఉన్నాయన్నారు.అసెంబ్లీఎన్నికలసందర్భంల ోఎన్నికలప్రచారంలోపాల్గొన్న నాటి నల్లగొండ ఎంపి నేటి నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తుత మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు తోపుచర్ల తో పాటు జిల్లాలోని అన్ని లిఫ్టులను పూర్తి చేసి చెరువులను నింపి రైతులకు సాగునీరందిస్తామని ఉత్తర ప్రగల్బాలు పలికారన్నారు. ఏడాదిలోపు లిఫ్ట్ పనులు పూర్తి యలేని పక్షంలో రైతులు తమ ను చెట్టుకు కట్టివేయాలని ప్రకటించడం జరిగిందన్నారు.ఎన్నికలు జరిగి మూడేళ్లు గడిచిన ఇప్పటి వరకు తోపుచర్ల లిఫ్ట పనులను పూర్తి చేయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, లను ఎప్పుడు ఎక్కడ ఏ చెట్టుకు కట్టివేయాలో వారిద్దరూనిర్ణయించుకోవాలన్నారు.అధికారం కోసం కల్ల బొల్లి మాటలు చెప్పిఅధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యే నాయకులు రైతుల పై ఏమాత్రం ప్రేమఉన్న తక్షణమే తోపుచర్ల లిఫ్ట పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన చేపట్టి ప్రభుత్వం మెడలు వంచి లిఫ్ట్ పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తామని హెచ్చరించారు. అదే విధంగా తోపుచర్ల ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గున్ రెడ్డి గూడెం నుండి మంగాపురం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, రూ. 6 కోట్లు,తోపుచర్ల నుంచి మాడ్గులపల్లి రహదారి నిర్మాణానికి రూ. 3 కోట్లు పుచ్చకాయలగూడెం నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ. 1 కోటి నిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంజూరు చేసినట్టు స్థానిక నాయకులు పత్రికలలో ప్రకటించి రెండేళ్లు గడిచిన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణ పనులకు అతిగతి లేకాపోగా నిధుల మంజూరు జడ లేదని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వహయాం లో మంజూరై న నిధులతో చేపట్టిన పనులను మాత్రమే శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలుచేస్తూ కాలయాపన చేయడం తప్ప మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా నిధులు తీసుకొచ్చిన పాపాన పోలేదని అయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీత్యాతండ, తోపుచర్ల, గ్రామ పంచాయతీ సర్పంచులు రాయరావు ఉమారాణి-వెంకన్న, నన్నెబోయిన పార్వతమ్మ -రమేష్,బిఆర్ ఎస్ నాయకులు తంగేళ్ల సీతారాంరెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, పోతురాజు యాదయ్య, మాడ్గుల చుక్కయ్య, నిమ్మల సీతారాంరెడ్డి, మంచికంటి అమృతరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రషీద్,ప్రభాకర్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ, రాష్ట్ర స్థాయి క్రిడలలో ఎంపికైన విద్యార్థులకు సన్మానం

**మిర్యాలగూడ మే 17:-( ప్రభాత సూర్య) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో 7వ రోజు ఆదివారం కళాశాల నుండి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో ఎన్నికైన విద్యార్థులను, కళాశాల అభివృద్ధికి తోడ్పడిన దాతలను సన్మానించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, ఏకాగ్రత, సహకార భావం పెరిగి చదువులోకూడా మెరుగైన ఫలితాలను సాధిస్తారన్నారు. కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన కళాశాల సిబ్బంది పి. వెంకటరమణ, నంద్యాల శేఖర్ రెడ్డి, డా. పి.రవీందర్ ను ఘనంగా సత్కరించారు. ప్రస్తుత పరిస్థితులలో దాతల సహకారం తోనే ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి చెందుతాయని కళాశాల ప్రిన్సిపల్ దాతలను కొనియాడారు.



కార్యక్రమానంతరం జరిగిన సాంస్కృతిక వేడుకలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.. కాలనీవాసులతో సమావేశం, అధైర్యపడవద్దని భరోసా**



**పటాన్చెరు, మే 17,ప్రభాత సూర్య:** పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసా అందించారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కేటాయించడం జరిగిందని.. తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని.. ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ..ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగుతోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీ లో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తి తో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయోగానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని.. ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతోపాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.**

2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారానికి కాలనీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్ సిఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు, సత్య రావు, లింగరాజు, విజయ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



# వైటిపిఎస్ 3వ యూనిట్‌లో భారీ అగ్నిప్రమాదం

## దగ్ధమైన కేబుళ్ళు, ఆస్తి నష్టం ..3రోజుల క్రితమే ఉత్పత్తి ప్రారంభించిన 3వ యూనిట్



**మిర్యాలగూడ, మే 17:-( ప్రభాత సూర్య):** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ( వైటిపిఎస్)లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో విద్యుత్ ఆయిల్ లికేజి, షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు సమాచారం.? విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిన వెంటనే దట్టమైన పొగలతో మంటలు వ్యాపించడంతో ప్లాంట్‌లో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే అక్కడ విధుల్లో ఉన్న అధికారులు, ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది తక్షణమే స్పందించారు. అప్రమత్తమైన సిబ్బంది ఫైర్ సేఫ్టీ పరికరాల సహాయంతో మంటలను సకాలంలో అదుపు చేశారు.? అధికారులు సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు ఇతర విభాగాలకు వ్యాపించకుండా అడ్డుకోవడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పింది. ఆదివారం కావడం, అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్టేషన్ అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు . కంట్రోల్ కేబుల్స్, వాల్వ్ లు దెబ్బతిన్నప్పటికీ మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా సకాలంలో చర్యలు తీసుకోవటం తో ప్రధాన యంత్రాలకు ముప్పుతప్పిందని సమాచారం. ప్రమాదంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. పంపు వద్ద ఆయిల్ లీకేజీ కావడం, షార్ట్ సర్క్యూట్ జరగటం వల్ల ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా





అంచనా వేసినట్లు సమాచారం. మరిన్ని వివరాల కోసం ప్రయత్నించగా అధికారులు స్పందించలేదు. కాగా మూడు రోజుల క్రితమే మూడో యూనిట్ సిఓడి ( సింక్రోనైజ్డ్) పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభించారు. స్వల్ప వ్యవధిలోనే ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం. గతంలో ఒకటో యూనిట్లో అగ్ని ప్రమాదం జరిగి భారీ ఎత్తున ఆస్తి నష్టం జరిగింది. 4000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో 4400 వాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల 5 యూనిట్లను నిర్మిస్తున్నారు. దీనిలో 1, 2, 4వ యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం కాగా, 3 రోజుల క్రితమే మూడో యూనిట్ ను ప్రారంభించారు. మిగిలిన 5వ యూనిట్ త్వరలో పూర్తి కానుంది. 29వేల కోట్లతో ప్రారంభించిన పవర్ స్టేషన్ నిర్ణీత సమయానికి పూర్తి కాకపోవటం, ప్రభుత్వాలు మారటం, యంత్రాల ధరలు పెరగడంతో అంచనా వ్యయం దాదాపు 55 వేల కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. దీనికి తోడు ప్రమాదాలు జరుగుతుండడంతో వ్యయం మరింత పెరిగి ప్రభుత్వానికి గుదిబండలా తయారవుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

## విమానయాన సంస్థలకు భారీ ఊరట

### ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ తగ్గింపు

న్యూఢిల్లీ: విమానయాన సంస్థలకు భారీ ఊరట కలిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ ను భారీగా తగ్గించింది. ఏటీఎఫ్‌పై ప్రస్తుతం ఉన్న వ్యాట్‌ను 25 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. విమానాలు నడిపేందుకు జెట్ ఇంజన్లలో ఏటీఎఫ్ వినియోగిస్తున్నారు. వ్యాట్ తగ్గింపునకు ఢిల్లీ సర్కార్ తాజా నిర్ణయంతో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాయాశ్రంలో ఇంధనం కొనుగోలు చేసే విమానయాన సంస్థలు తక్కువ ధరలను చెల్లించే వీలుంటుంది. 'ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 25 శాతం నంచి 7 శాతానికి తగ్గించాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఎయిర్‌లైన్స్‌కు, సాధారణ ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుంది' అని ఒక అధికార ప్రకటన విడుదల చేశారు. దీనికి ఒకరోజు ముందు మహారాష్ట్ర ప్రభుత్వం సైతం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. మే 15వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, గ్లోబల్ క్రూడాయిల్ ధరల పెరుగుదల, సరఫరాలో అవాంతరాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. భారతీయ విమానాయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చుల్లో సుమారు 35 నుంచి 45 శాతం జెట్ ఇంధనానికే ఖర్చువుతుంది. ఏటీఎఫ్‌పై వ్యాట్ తగ్గింపు నిర్ణయంతో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి ప్రముఖ విమానయాన సంస్థలకు ఒకింత ఊరట కలుగనుంది.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

### నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి

### మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్: ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది.

## 'ఐక్య' సంస్థ ప్రారంభం వెనుక ఉద్దేశం ఇదే: మంచు మనోజ్, మౌనిక



**'ఐక్య ధైర్య సేన సమితి'ని ప్రారంభించిన మంచు మనోజ్, మౌనిక**

**సేవా భావం ఉన్నవారందరినీ ఒకే వేదికపైకి తేవడమే లక్ష్యమన్న మనోజ్**

**మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై కూడా దృష్టి సారిస్తామన్న మౌనిక**

**ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరించిన మనోజ్ దంపతులు**

**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

సమాజానికి సేవ చేయాలనే బలమైన ఆలోచన ఉన్న ప్రతీ ఒక్కరినీ ఒకే గొడుగు కిందకు తేవాలనే గొప్ప లక్ష్యంతోనే ఐక్య సంస్థను ప్రారంభించినట్టు నటుడు 'రా కింగ్' మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక భూమా వెల్లడించారు. తన పుట్టినరోజు నేపథ్యంలో, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో "ఐక్య ధైర్య సేన సమితి" అనే తమ సామాజిక సేవా సంస్థను మనోజ్ అధికారికంగా ఆవిష్కరించారు. సేవా భావం ఉన్నవారందరికీ ఒక వేదికను అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గురించి మనోజ్ భావోద్వేగంగా మాట్లాడుతూ, "సమాజానికి అండగా నిలబడటం నేను, నా భార్య మౌనిక మా పెద్దల నుంచి నేర్చుకున్నాం. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినా, ఒకే ఆలోచన ఉన్న వారందరి కోసం ఒక వేదిక ఉండాలనిపించింది. ఈ ఆలోచన నిజానికి నా భార్య మౌనికది. ఆమె స్ఫూర్తితోనే ఈ సంస్థను ప్రారంభిస్తున్నాం. దీని ద్వారా ఎవరికి నిజమైన సహాయం అందినా అదే మాకు గొప్ప విజయం" అని తెలిపారు. ఈ రోజు నుంచే ఐదుగురు పిల్లల విద్యా బాధ్యతలను స్వీకరిస్తున్నామని, ఈ సేవలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ గ్రామానికి విస్తరిస్తామని ఆయన ప్రకటించారు. అనంతరం మౌనిక భూమా మంచు మాట్లాడుతూ, "మంచి ఉద్దేశంతో నేను, మనోజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. ఇది మా తల్లిదండ్రుల ఆశీర్వాదాల వల్లే సాధ్యమైంది. ఈ ట్రస్ట్ ద్వారా రక్తదానంతో పాటు మహిళా సాధికారత, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతాం. 'నమస్తే వరల్డ్' సంస్థ ద్వారా టాయ్ మేకింగ్ వంటి కోర్సులతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, "ఐక్య ధైర్య సేన సమితి" పేరును అధికారికంగా ప్రకటించారు. మనోజ్ కుటుంబంతో తమకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని, చిన్నప్పటి నుంచే మనోజ్‌లో సేవా భావం ఉందని కొనియాడారు. మౌనిక ఆలోచనతో పుట్టినరోజున ఈ ట్రస్ట్ ప్రారంభించడం అభినందనీయమని, ఈ కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకవైపు 'డేవిడ్ రెడ్డి' వంటి భారీ చిత్రాలతో నటుడిగా బిజీగా ఉంటూనే, మరోవైపు 'ఐక్య ధైర్య సేన సమితి' ద్వారా సమాజ సేవకు అంకితం కావడం పట్ల మనోజ్ దంపతులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సినిమాలు, సమాజ సేవ అనే రెండు మార్గాల్లో మనోజ్ తన ప్రయాణాన్ని బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు.



## మాడుగుల పల్లి మండల టీయూడబ్ల్యూజే (ఐజేయు ) విలేకరుల సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మాడుగులపల్లి ప్రభాత సూర్య (మే 15) ప్రతినిధి:** జర్నలిస్టుల వృత్తి నిర్వహణ రోజురోజుకు సంక్లిష్టమవుతున్న దశలో అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది సమస్యలను పరిష్కరించేందుకు అనివార్యగం సంఘటితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాడుతూ అనేక సత్ఫలితాలను, విజయాలను సాధించిన జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల స్థాయి నుండి, మున్సిపల్, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి , రాష్ట్ర శాఖలో కలుపుకొని జాతీయస్థాయిలో నే అతిపెద్ద సంఘంగా విస్తరించి గ్రామీణ ప్రాంత విలేకరుల అక్రిడేషన్ సౌకర్యం, బస్సు పాసులు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతుంది జర్నలిస్టుల సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనే దిశగా టియుడబ్ల్యూజే (ఐ జె యు) నిరంతరం విలేకరుల పక్షాన పోరాటం చేస్తుంది ఇందులో భాగంగా ఆదివారం నాడు మాడుగుల పల్లి లోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన జనరళి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు విలేకరులు హాజరై సభ్యత్వాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు షేక్ రసూల్, దర్శనం రాంబాబు, నాగరాజు, రమేష్, తిరుమలేష్, గంట రవి, షేక్ మౌలాలి, శ్రీను, సైదులు, వద్ది రామకృష్ణ, అఫ్జల్, తదితరులు హాజరై సభ్యత్వాన్ని తీసుకున్న వారిలో ఉన్నారు.

## పెట్రో ఉత్పత్తుల ధరల పెంపుకు నిరసనగా సిపిఎం ధర్నా



**మిర్యాలగూడ , మే 17:-( ప్రభాత సూర్య):** వేములపల్లి మండలం కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా చేశారు. పెంచమని ప్రగల్భాలు పలికిన మోడీ ఎలా పెంచారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదురి శశిధర్ రెడ్డి, రండి శ్రీను, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు రైతు సంఘం నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు పెంటమల్ల సుకన్య మల్లయ్య పాల్గొన్నారు.

## ఏదులాపురం 13వ వార్డులో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబు



**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** ఏదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలో పివి భవన్ పక్కన ప్రకాష్ నగర్ రోడ్డు లో వోల్టేజ్ 100 కేవి ట్రాన్స్ఫర్ ఓపెనింగ్ చేసిన ముద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు విద్యుత్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోక్య బర్మావత్తు ఏఈ ప్రభాకర్ 13 వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు తొమ్మిదో వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ వెంకటనారాయణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ సుశీల తనయుడు వెంకట్ 11వ వార్డు కౌన్సిలర్ పేరం వెంకట్ లక్ష్మి శ్రీనివాస్రావు లైన్ ఇన్స్పెక్టర్ ఎస్డి జాకీర్ షరీఫ్ అసిస్టెంట్ లైన్మెన్ఎండి యూసుఫ్ గ కర్లపూడి ఏసు పంతంగి వేణుగోపాల్ గోగుల శ్రీనివాసరావు ట్రాన్స్ఫార్మర్ స్థలం దాత హనుమంతరావు యాసీన్ జాఫర్ శ్రీను ఇందిరమ్మ కాలనీ పేస్టు సత్యనారాయణ బైరు రమేష్ బైరు వెంకట నారాయణ ఉపేందర్ మైనార్టీ నేత నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

### రూ.5.5 కోట్ల విలువైన పసిడి స్వాధీనం

న్యూఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి అక్రమ బంగారం గుట్టురట్టయింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ బంగారం స్మగ్లింగ్ యత్నాలను భగ్నం చేశారు కస్టమ్స్ అధికారులు. పక్కా సమాచారంతో నిఘాపెట్టిన కస్టమ్స్ విభాగం అధికారులు.. అమెరికా నుంచి వచ్చిన ఓ భారత సంతతి వ్యక్తి వద్ద నుంచి రూ.5.5 కోట్ల విలువైన పసిడిని స్వాధీనం చేసుకున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి వచ్చిన సదరు ప్రయాణికుడు ఎవరికీ అనుమానం రాకుండా విమానాశ్రయం నుంచి బయటపడేందుకు యత్నించాడు. అయితే.. అంతర్జాతీయ స్మగ్లర్లు భారీగా బంగారాన్ని భారత్‌కు తరలిస్తున్నారనే ముందస్తు సమాచారంతో అధికారులు అప్పటికే అలర్ట్ అయ్యారు. సదరు ప్రయాణికుడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో కస్టమ్స్ బృందం అతడిని అడ్డుకుని విచారించింది. అతడిని, లగేజీని తనిఖీ చేయగా.. అసలు విషయం వెలుగుచూసింది.

# నోరూరించే ఉలవల రసం..



రసం. రసం చాలా టేస్టీగా ఉంటుంది. అనేక ప్రాంతాల్లో ఈ రసం రెసిపీ చాలా ఫేమస్. ఇందులో ఉలవచారు రసం ప్రధానంగా చెప్పుకోవాలి. ఉలవచారు రసంలో మనకు ఎక్కువగా వెల్లుల్లి ఫ్లేవర్ వస్తుంది. ఉడిపి-- మంగుళూరు రీజియన్ లో ఈ రసం మనకు ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రసం చాలా స్పైసీగా ఉంటుంది. ఇందులో తాజా ఉలవలు మరియు వెల్లుల్లి పేస్ట్ ను వాడతారు. మీకు కనుక ఐరన్ లోపం ఉంటే ఉలవచారు తినడం చాలా మంచిది. టేస్ట్ తో పాటు అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉలవచారుతో కలుగుతాయి. ఉలవచారును చేసిన రోజు కంటే తెల్లవారి తింటే చాలా రుచిగా ఉంటుంది. మనలో ఉన్న ఐరన్ లోపాన్ని సవరించేందుకు ఈ రసం చాలా గొప్ప వంటకం. ఫ్రిడ్జ్ లో పెట్టి ఈ రసాన్ని చేసిన రోజు తెల్లవారి తినడం వలన మరింత రుచిగా ఉంటుంది.

# ఫైబర్ పవర్‌తో ఫ్లఫీ జొన్న ఇడ్లీలు..

ఈ రోజుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ మన సంప్రదాయ ధాన్యాలైన మిల్లెట్స్ మళ్లీ ప్రాచుర్యం పొందుతున్నాయి. అందులో ముఖ్యంగా జొన్నలు (రాశీతీస్త్రష్ట్రబఎ) శరీరానికి అవసరమైన పోషకాలు అందించే శక్తివంతమైన ధాన్యం. బియ్యంతో చేసే సాధారణ ఇడ్లీలకు బదులుగా జొన్నలతో చేసే ఇడ్లీ మరింత ఆరోగ్యకరమైనది, తేలికగా జీర్ణమయ్యేది. మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలని కోరుకునేవారికి, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవారికి ఇది ఉత్తమమైన అల్పాహారంగా చెప్పవచ్చు. సంప్రదాయ రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జొన్న ఇడ్లీని ఇంట్లో సులభంగా తయారు చేసుకోనే విధానం ఈ వీడియో ద్వారా తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: ఒక కప్పు మినప గుళ్ళురెండు కప్పులు జొన్నలు (శుభ్రపరచినవి)ఒక టీస్పూన్ సగ్గుబియ్యం తగినంత ఉప్పుఅవసరమైనంత నీరు కలియుగాన్ని షేక్ చేస్తున్న ఎద్దు ప్రవర్తన.. ఇది సైన్స్‌కే సవాల్, అంతు చిక్కని మహిమ నానబెట్టడంమొదట మినప గుళ్ళను మరియు జొన్నలను వేర్వేరుగా 2--3 సార్లు శుభ్రంగా కడగాలి. తరువాత ఒక పెద్ద గిన్నెలో మినప గుళ్ళు, మరో గిన్నెలో జొన్నలు వేసి 6--8 గంటలు లేదా రాత్రంతా నానబెట్టాలి. సగ్గుబియ్యం మినప గుళ్ళతో కలిపి నానబెట్టవచ్చు. జొన్నలు మరియు మినపగులను కలిపి కూడా నానబెట్టుకొని రుబ్బుకోవచ్చు.



# రసాయనాలు లేకుండా మీ చర్మం మెరుగు



నేటి వేగవంతమైన జీవనశైలి , పెరుగుతున్న కాలుష్యం ప్రభావాలు ప్రజల చర్మంపై స్పష్టంగా కనిపిస్తాయి. సూర్యరశ్మి, దుమ్ము , రసాయన ఉత్పత్తుల వాడకం వల్ల ముఖ ఛాయ పాలిపోతుంది. చాలా మంది ఖరీదైన సౌందర్య చికిత్సలను ఆశ్రయిస్తారు. కానీ ఇప్పుడు ఇంటి చిట్కాలతో కూడా సహజంగా చర్మాన్ని కాంతివంతం చేసుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగాళదుంపలు, టమోటాలు , పెరుగు వంటి కొన్ని సాధారణ వంటగది పదార్థాలు మీ చర్మానికి సహజ బ్లీచ్‌గా పనిచేస్తాయి. న్యూస్18 హిందీ కథనం ప్రకారం ఇలా చేస్తే మీ స్కిన్ గ్లో పెంచుకోవచ్చు. ముందుగా బంగాళదుంప రసం చర్మానికి అత్యంత ప్రయోజనకరమైనదిగా పరిగణించబడుతుంది. బంగాళదుంపలలో ఉండే ఎంజైమ్‌లు , విటమిన్ చర్మపు మచ్చలను తేలికపరచడంలో సహాయపడతాయి. దీనిని ఉపయోగించడానికి ఒక తాజా బంగాళదుంపను తురిమి, దాని రసాన్ని తీసి, నేరుగా ముఖానికి పట్టించాలి. సుమారు 10-15 నిమిషాల తర్వాత మామూలు నీటితో కడిగేయాలి. దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల క్రమంగా చర్మ ఛాయ మెరుగుపడి, సహజంగా కాంతివంతమైన చర్మం లభిస్తుంది.దీని రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, అనవసరపు కొవ్వు కరుగుతుంది. భోజనానికి ముందు దీని రసాన్ని సేవించడం వల్ల గ్యాస్, ఎసిడిటీ, కడుపు నొప్పి మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడి సర్వసాధారణం అయిపోయింది. పునర్నవలో యాంటీ-స్ట్రెస్ యాంటీ-డిప్రెసెంట్ గుణాలు ఉన్నాయి.

# గడ్డి అనుకుంటే పొరపాటే.. మీ పెరట్లోని ఈ చిన్న మొక్క కిడ్నీ రాళ్లను కరిగించేస్తుంది..



పునర్నవ అనే ఆయుర్వేద మొక్క కిడ్నీ సమస్యలు, బీపీ, ఒత్తిడి వంటి అనేక సమస్యలకు సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. దీని ఔషధ గుణాలు శరీరాన్ని పునరుజ్జీవింపజేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రకృతిలో మనకు తెలియని ఎన్నో అద్భుతమైన ఔషధ మొక్కలు ఉన్నాయి. వాటిలో అత్యంత కీలకమైనది 'పునర్నవ'. సాధారణంగా మన ఇంటి చుట్టుపక్కల, పొలాల్లో ఒక గడ్డి మొక్కలా కనిపించే దీనికి ఆయుర్వేదంలో విశిష్ట స్థానం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖీరీ వంటి ప్రాంతాల్లో విరివిగా లభించే ఈ మొక్క, పేరుకు తగ్గట్టుగానే శరీరంలోని కణాలను మళ్ళీ పునరుజ్జీవింపజేసే శక్తిని కలిగి ఉంటుంది. అందుకే దీనిని 'పునర్నవ' (మళ్ళీ కొత్తగా చేసేది) అని పిలుస్తారు. ప్రస్తుత కాలంలో మారిన ఆహారపు అలవాట్ల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆయుర్వేద నిపుణులు న్యూస్18 హిందీకి వివరాల ప్రకారం, పునర్నవ మొక్క కిడ్నీల పనితీరును మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల, ఇది శరీరంలోని 'గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్'ను పెంచుతుంది. అంటే కిడ్నీలు రక్తాన్ని వడకట్టే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో నీరు చేరి వాపులు వస్తుంటాయి. పునర్నవ రసం లేదా కషాయం తీసుకోవడం వల్ల ఈ వాపులు తగ్గి, శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి. బీపీ నియంత్రణలో లేని వారికి పునర్నవ ఒక సహజ సిద్ధమైన ఔషధం. పునర్నవ వేర్ల పొడిని తేనెతో కలిపి తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో విటమిన్-సి, విటమిన్-బి, అనేక పోషక విలువలు ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అధిక బరువుతో సతమతమయ్యే వారికి పునర్నవ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ (పీచు పదార్థం) ఉంటుంది.


# ఎల్‌పీజీ టెన్షన్ లేదు... సింపుల్‌గా 50 రకాల వంటలు



ప్రస్తుతం ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతతో ఇండక్షన్ స్టవ్, ఎలక్ట్రిక్ కుకర్స్ కొనేందుకు పోటీపడుతున్నారు. 50 రకాల వంటల్ని సింపుల్‌గా చేసే స్మార్ట్ ఎలక్ట్రిక్ కుకర్ ఒకటి అమెజాన్‌లో బెస్ట్ సెల్లర్‌గా ఉంది. ఆ ఎలక్ట్రిక్ కుకర్ గురించి తెలుసుకోండి. ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్, ఎల్పీజీ కొరతకు వంట ప్రత్యామ్నాయాలు, మల్టీ ఫంక్షన్ ఎలక్ట్రిక్ కుకర్, అమెజాన్ బెస్ట్ ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్ ఇండియా, స్మార్ట్ ఎలక్ట్రిక్ కుకర్, ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకింగ్ టెక్నాలజీ, ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో 7 ఇన్ 1 కుకర్ ఫీచర్లు ఇటీవల ఎల్పీజీ కొరత చాలా కుటుంబాలకు పెద్ద సమస్యగా మారింది. అందుకే చాలా మంది కొత్త వంట మార్గాలు వెతుకుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వంట పరికరాలు ఇప్పుడు ఎక్కువగా ఉపయోగంలోకి వస్తున్నాయి. వేగంగా వంట చేయడం, సురక్షితంగా ఉండడం, సులభంగా ఉపయోగించుకోవడం వల్ల ఇవి మంచి ఎంపికగా మారాయి. ఈ విభాగంలో చాలా ప్రజాదరణ పొందిన పరికరం ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో 6క్యూ.టి 7-ఇన్-1 ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్. ఇది అమెజాన్ లో నెంబర్ 1 బెస్ట్‌సెల్లింగ్ ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్‌గా నిలిచింది. 1,73,000 కంటే ఎక్కువ కస్టమర్ రివ్యూలలో 5 లో 4.7 స్టార్ రేటింగ్ రావడం దీనిపై వినియోగదారుల నమ్మకాన్ని చూపిస్తుంది. ముఖ్యంగా బిజీ కుటుంబాలు, పని చేసే ప్రొఫెషనల్స్ కోసం ఇది చాలా ఉపయోగకరమైన వంట పరికరం. దీని అసలు ధర రూ.20,499 కాగా డిస్కౌంట్‌లో రూ.13,999 ధరకే లభిస్తోంది. ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్, ఎల్పీజీ కొరతకు వంట ప్రత్యామ్నాయాలు, మల్టీ ఫంక్షన్ ఎలక్ట్రిక్ కుకర్, అమెజాన్ బెస్ట్ ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్ ఇండియా, స్మార్ట్ ఎలక్ట్రిక్ కుకర్, ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకింగ్ టెక్నాలజీ, ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో 7 ఇన్ 1 కుకర్ ఫీచర్లు అమెజాన్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఇన్‌స్టంట్ పాట్ డ్యూయో 6క్యూ.టి 7-ఇన్-1 ఎలక్ట్రిక్ ప్రెషర్ కుకర్ ఒక మల్టీ-ఫంక్షనల్ కిచెన్ పరికరం. సాధారణంగా వంటింట్లో ఉపయోగించే ఏడు పరికరాల పనిని ఇది ఒక్కటే చేస్తుంది. ఇది ప్రెషర్ కుకర్, స్లో కుకర్, రైస్ కుకర్, స్టీమర్, సాటే పాన్, యోగర్ట్ మేకర్, ఫుడ్ వార్మర్ గా పనిచేస్తుంది. అందువల్ల వంటింట్లో చాలా పరికరాలు పెట్టాల్సిన అవసరం తగ్గుతుంది. స్థలం కూడా ఆదా అవుతుంది, సమయం కూడా ఆదా అవుతుంది. ఆధునిక ప్రెషర్ కుకింగ్ టెక్నాలజీ వల్ల ఇది సాధారణ వంట పద్ధతుల కంటే సుమారు 70 శాతం వేగంగా వంట పూర్తి చేస్తుంది. రైస్, దాల్, సూప్స్, స్నాక్స్ వంటి సాధారణ వంటలు మాత్రమే కాదు, చికెన్ లేదా మటన్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటలు కూడా వేగంగా తయారు చేయవచ్చు.

# పీరియడ్స్‌కి ముందు రొమ్ముల్లో నొప్పి వస్తుంటే..

ముఖ్యంగా పీరియడ్స్ వచ్చే ముందు రొమ్ముల్లో నొప్పి, బరువుగా అనిపించడం లాంటివి గమనించగానే.. "ఇది బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణమేమో" అనే భయం మొదలవుతుంది. కచ్చితంగా టైమ్‌కి వచ్చే ఈ నొప్పి, బ్లీడింగ్ ఆగిపోయే వరకు వారిలో ఆందోళన పెంచుతుంది. సమయంలో ఎదురయ్యే కొన్ని శారీరక మార్పులు మహిళలను తరచుగా ఆందోళనకు గురిచేస్తుంటాయి. ముఖ్యంగా పీరియడ్స్ వచ్చే ముందు రొమ్ముల్లో నొప్పి, బరువుగా అనిపించడం లాంటివి గమనించగానే.. "ఇది బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణమేమో" అనే భయం మొదలవుతుంది. కచ్చితంగా టైమ్‌కి వచ్చే ఈ నొప్పి, బ్లీడింగ్ ఆగిపోయే వరకు వారిలో ఆందోళన పెంచుతుంది. అయితే, శరీరం ఇచ్చే ఇలాంటి సంకేతాలను సరిగ్గా అర్థం చేసుకుంటే ఈ ఆందోళన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. నెలసరి సమయంలో ఎదురయ్యే కొన్ని శారీరక మార్పులు మహిళలను తరచుగా ఆందోళనకు గురిచేస్తుంటాయి. ముఖ్యంగా పీరియడ్స్ వచ్చే ముందు రొమ్ముల్లో నొప్పి బరువుగా అనిపించడం లాంటివి గమనించగానే.. "ఇది బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణమేమో" అనే భయం మొదలవుతుంది. కచ్చితంగా టైమ్‌కి వచ్చే ఈ నొప్పి, బ్లీడింగ్ ఆగిపోయే వరకు వారిలో ఆందోళన పెంచుతుంది. అయితే, శరీరం ఇచ్చే ఇలాంటి సంకేతాలను సరిగ్గా అర్థం చేసుకుంటే ఈ ఆందోళన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్ కాదు నెలసరికి ముందు రొమ్ముల్లో నొప్పి, బరువు లేదా



సున్నితంగా మారడం అనేది బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఇది చాలామంది మహిళల్లో కనిపించే ఒక సహజమైన మార్పు మాత్రమే. ఈ లక్షణాలకు ఒక స్పష్టమైన పద్ధతి ఉంటుంది. పీరియడ్స్ రావడానికి కొన్ని రోజుల ముందు ఈ నొప్పి మొదలవుతుంది. మళ్లీ పీరియడ్ ముగియగానే దానంతట అదే తగ్గిపోతుంది. ఇలా ఒక సైకిల్‌లాగా జరుగుతుందంటే.. అది కేవలం శరీరంలోని హార్మోన్ల మార్పుల వల్ల జరుగుతోందని అర్థం చేసుకోవాలి.

క్యాన్సర్ కాదు నెలసరికి ముందు రొమ్ముల్లో నొప్పి, బరువు లేదా సున్నితంగా మారడం అనేది బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఇది చాలామంది మహిళల్లో కనిపించే ఒక సహజమైన మార్పు మాత్రమే. ఈ లక్షణాలకు ఒక స్పష్టమైన పద్ధతి ఉంటుంది. పీరియడ్స్ రావడానికి కొన్ని రోజుల ముందు ఈ నొప్పి మొదలవుతుంది. మళ్లీ పీరియడ్ ముగియగానే దానంతట అదే తగ్గిపోతుంది. ఇలా ఒక సైకిల్‌లాగా జరుగుతుందంటే.. అది కేవలం శరీరంలోని హార్మోన్ల మార్పుల వల్ల జరుగుతోందని అర్థం చేసుకోవాలి. నొప్పి ఎందుకు వస్తుంది? ప్రతి నెలా శరీరంలో జరిగే సహజమైన హార్మోన్ల మార్పులకు రొమ్ములు రియాక్ట్ అవుతాయి. పీరియడ్స్‌కి ముందు ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ అనే హార్మోన్ల స్థాయిలు పెరుగుతాయి. ఈ హార్మోన్ల ప్రభావం వల్ల రొమ్ముల్లో ఉండే పాల గ్రంథులు, నాళాలు పెద్దవిగా మారి ద్రవాలను నిలిపి ఉంచుతాయి. దీనివల్లే ఆ భాగంలో వాపు, సున్నితత్వం, బరువుగా అనిపించడం లాంటివి జరుగుతాయి. కొందరిలో పచ్చిగా ఉన్నట్లు లేదా లాగుతున్నట్లుగా డల్ పెయిన్ ఉంటుంది. మెడికల్ పరిభాషలో దీనిని "సైక్లికల్ బ్రెస్ట్ పెయిన్" అంటారు. ఇది ప్రీమెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ (ప్రీమీ)లో చాలా కామన్. నొప్పి ఎందుకు వస్తుంది? ప్రతి నెలా శరీరంలో జరిగే సహజమైన హార్మోన్ల మార్పులకు రొమ్ములు రియాక్ట్ అవుతాయి. పీరియడ్స్‌కి ముందు ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ అనే హార్మోన్ల స్థాయిలు పెరుగుతాయి.